సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 9 | అక్టోబర్ | 2024 | పేజీలు : 21



## భవానీమాత గా శ్రీ భద్రకాళి అమ్మవారు



2 లో



# ఈసారైన వచ్చేనా!



ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం సన్నాహాలు

నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు

అక్టోబర్ 15 నుంచి

దరఖాస్తుదారుల ఎంపిక పై కసరత్తు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 08: నిరుపేదలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సొంతింటి కళ అయిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ సారైన ముహూర్తం కుదిరెనా అనే వ్యాఖ్యలు లబ్దిదారులు వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వచ్చే నెల 15 నుంచి లబ్దిదారులను ఎంపిక చేస్తామని త్వరలో విధివిధానాలు సైతం ఖరారు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో పేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి.10 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం చెప్పినా ఎక్కడ అమలు కాలేదు. దీంతో లక్షలాది మంది పేద ప్రజల సొంత ఇంటి కల కోసం ఎంతో ఆత్రుతుగా ఎదురు చూస్తున్నారు. తీరా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వమే మిగతా 2లో..



2 లో

## ఎస్వీ టవర్స్‌లో భారీ అగ్నిప్రమాదం

జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో

ఫైర్ స్టేషన్ ఉన్న ఏం చేయలేని పరిస్థితి

కాలం చెల్లిన ఫైర్ ఇంజన్ ముందు బైఠాయించి

నిరసన తెలిపిన స్థానికులు

## మేడారంలో ఘనంగా మొక్క ముడుపు పండుగ

ఆలయ సన్నిధిలో మొక్కలు నాటిన పూజారులు

ప్లాస్టిక్ రహిత మేడారంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



8 లో




7 లో

## మెగా జాబ్ మేళా... మెగా సక్సెస్

2,500 మంది పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు

375 మందికి ఉద్యోగాలు, 612 మందికి ఇంటర్వ్యూలకు

అవకాశాలు అందించిన మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



## గ్రంథాలయానికి వనరుల కల్పనకు చర్యలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి , ధర్మసాగర్ అక్టోబర్ 08, మేజర్ న్యూస్: ధర్మసాగర్ శాఖ గ్రంథాలలో అవసరమైన వనరుల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హనుమ కొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ శాఖ గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, ఇతర సదుపాయాలను గురించి లైబ్రేరియన్, పాఠకులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రంథాలయానికి కావలసిన అదనపు వనరులకు ప్రతిపాదనలు అందజేస్తే అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిటిఓ శ్రీనివాస్ కుమార్, స్థానిక తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్

చెన్నారావుపేట అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): నేడు బుధవారం చెన్నారావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ మంగళవారం తెలిపారు. 33 కెవిలో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా బుధవారం ఉదయం 8:30 గంటల నుండి 10 గంటల వరకు అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# ఈసారైనా వచ్చేనా!

మొదటి పేజీ తరువాయి..

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కాకుండా ఇళ్లు నిర్మించుకుంటే రూ. 3 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించింది. ఈ పథకానికి లబ్దిదారులను ఎంపిక చేసినప్పటికి పూర్తిగా పార్టీ కార్యకర్తలకే ఇచ్చారనే విమర్శలు వ్యక్తం అయినాయి. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే తాము 5లక్షల ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించడం తో పేద వర్గాలన్ని నమ్మి కాంగ్రెస్ కు అధికారం అప్పచెప్పాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గానికి 3500 ఇంది రమ్మ ఇళ్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందనే సమా చారంతో పేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అయితే ప్రజాపాలనలో ఈ పథకం కింద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వారు అనందం వ్యక్తం చేస్తున్నారు.

### విధివిధానాలు ప్రకటిస్తేనే...

ఇందిరమ్మ ఇళ్ళ కోసం లబ్దిదారులను ఎంపిక చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం తో లబ్దిదారులు అనందం వ్య క్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పదేళ్ళ కు పైగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్న పేదల ఎంపిక ఎలా ఉంటుందన్నది అసక్తి గా మారింది. విధివిధనాలు ప్రకటిస్తే స్పష్టత రానుందని వారు పేర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇందిరమ్మ ఇళ్ళ పథకం ప్రధానమైంది. ఈ పథకం కింద లబ్దిదారుల ఇంటి నిర్మాణానికి అవస రమైన ఐదు లక్షల ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించింది. స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇంటిని నిర్మించి ఇస్తామని తెలిపింది.. ఎన్నికలు పూర్తయి తొమ్మిది నెలలు కావస్తోంది.



దీంతో ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి శ్రీకారం చుట్టడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి అర్హులను అక్టోబర్ 15 వ తేది నుంచి ఎంపికకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వీటి ప్రకారం ఉమ్మడి జిల్లా లో ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల నుంచి ఎంపిక ఉండనుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.ప్రధానంగా ఇంటి నిర్మాణానికి స్థలం ఉన్న వారికి మొదటగా ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది

### నియోజకవర్గానికి 3500 ఇండ్లు....

ఒక్కో నియోజకవర్గానికి 3500 మంది లబ్దిదారులను గుర్తించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల చొప్పున ఇవ్వాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి పథకాన్ని అమలు చేస్తోంది.ఈ పథకంలో చేరితే రాష్ట్ర ప్రభుత్వంపై కొంత ఆర్థిక భారం తగ్గుతుంది. ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొం దిస్తారా లేదంటే నూతనంగా మార్గదర్శకాలు ఉంటాయా అనేది తేలాల్సి ఉంది.

# భవానీమాత గా శ్రీ భద్రకాళి అమ్మవారు

### అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్ గుండు సుధారాణి

హనుమకొండ , అక్టోబర్ 08, మేజర్ న్యూస్ : శ్రీ భద్రకాళి అమ్మ వారు మంగళవారం భవానీ మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవ స్థానంలో దేవి శరన్నవ రాత్రులు మంగళవారం నాటికి ఆరువ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మ





వారిని భవానీమాత గా అలంకరించి అంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భవానీ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అమ్మ వారిని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తెప్పోత్సవం సందర్భంగా భద్రకాళి చెరువులో గుర్రపు డెక్క ఆకు తొలగింపు కార్యక్రమం పరిశీలించారు. యాదగిరి గుట్ట చైర్మన్ భాస్కరాయని నరసింహామూర్తి కుటుంబ సమేతంగా అమ్మ వారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి తెలిపారు.

# ఎస్వీ టవర్స్ లో భారీ అగ్నిప్రమాదం

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా కేంద్రంలోని కంకర బోర్డ్ ఎస్వీ అపార్ట్మెంట్లో మంగళవారం షార్క్ సర్క్యూట్ అయ్యి అగ్ని ప్రమాదం జరగగా అక్కడికి వచ్చిన ఫైర్ ఇంజన్ మూడు నెలల కిందటనే ఫైర్ ఇంజన్ ఔట్డేటెడ్ అయిపోయినా కూడా అక్కడికి తీసుకువచ్చి సిబ్బంది మంటలు ఆర్పడానికి ఎంత ప్రయత్నం చేసినా అవుట్ డేటెడ్ ఫైర్ ఇంజన్ కావడం వల్ల నీరు రాకపోవడం వల్ల మంటలు ఎగిసిపడడం జరిగింది ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో అపార్ట్మెంట్ వాసులు మరియు స్థానిక యువకులు తో కలిసి ఫైర్ ఇంజన్ ముందు నిరసన ఆందోళన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఫైర్ సిబ్బందితో అవుట్ డేటెడ్ అయినటువంటి ఫైర్ ఇంజన్ ఎందుకు తీసుకువచ్చారని బి అజయ్ సారధి రెడ్డి ప్రశ్నించారు పైన ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలా జరిగిందని వారు చెప్పడం జరిగింది ముఖ్యంగా అక్కడికి వచ్చిన సిబ్బంది మంటలపడానికి ప్రయత్నం చేసినా కూడా మంటలు ఆరలేదు ఈ సందర్భంగా మంటలార్పడానికి స్థానిక యువకులు మరియు అపార్ట్మెంట్ వాసులు చాలా



కృషి చేశారు వారికి మద్దతుగా నిలిచిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అక్కడికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ తో కూడా ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా అధికారులతో మాట్లాడి ఔట్డేటెడ్ ఫైర్ ఇంజన్ తొలగించి వేరే కొత్త వాహనాన్ని తీసుకువచ్చే విధంగా చర్యలు



తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా స్థానిక యువత మరియు అపార్ట్మెంట్ వాసులు బకెట్లతో చిన్న చిన్న మోటార్లతో మంటలు ఆర్పడానికి విశేషంగా కృషి చేశారు.

స్థానిక అపార్ట్మెంట్ వాసులను కంకర బోర్డ్ యువతను అభినందించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి సిబ్బంది ఎంత కృషిచేసిన మంటలు ఆగకపోవడంతో స్థానిక యువత మరియు అపార్ట్మెంట్ వాసులు బకెట్ల సాయంతో చిన్న మోటార్ల సాయంతో మంటలు ఆర్పడానికి కృషి చేసిన తీరును వారందరినీ స్థానిక మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అదే సార్ధిరెడ్డి అభినందించారు.

# నెక్కొండలో శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనం


### శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు అందుకున్న అమ్మవారు

నెక్కొండ అక్టోబర్ 8: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో త్రిపుర రూపిణీగా పూజలందుకుంటున్న దుర్గ అమ్మవారు నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో మంగళవారం శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో ఆరవ రోజున షష్టి పర్వదినాన సకల సౌభాగ్యాలను ప్రసాదించే మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులు కొలిచినట్లు ఆలయ అర్చకులు బీవీఎన్ శాస్త్రి తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దర్శనం శుభకరమని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ శాస్త్రి ఈ సందర్భంగా తెలిపారు.వ్యాపార,వాణిజ్య వ్యవహారాలలో పురోగతికి, ఆర్థిక పురోభివృద్ధికి, భౌతిక వాంఛలతో నిరీక్షిస్తున్న వారు శరన్నవరాత్రి ఉత్సవాలలో శ్రీ మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిస్తున్న మహాలక్ష్మి అమ్మవారి పూజలో పాల్గొని శుభ ఫలితాలు పొందుతున్నారన్నారు. ద్వారా శుభ ఫలితాలు పొందవచ్చు. గోత్రనామాదులతో మహిళా భక్తులు మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన చేశారు.ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన నిత్య పూజలో బీఆర్ఎస్ నాయకులు, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొత్తకొండ గణేష్, భవాని మాలధారులు దుగ్యాల నిఖిల్ అయిల ఆదిత్య, గుండం ప్రశాంత్, విగ్రహ దాతలు మార్త రాజు రజిత, కొమ్మారెడ్డి రుక్మిణి రవీందర్ రెడ్డి,,ఐల సరస్వతి విజయ్, శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు కళ్యాణి, అనిత,కిషన్,ధనిష్ట తదితరులు పాల్గొన్నారు.





## మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గామాత



రాయపర్తి అక్టోబర్ 8(మేజర్ న్యూస్ సూర్య): దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో దుర్గ మాత విగ్రహాలను వివిధ రూపాలలో అలంకరించగా భక్తులు అమ్మ వారి దీవెనలు పొందారు .మంగళవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో విక్టరీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాత మండపాలలో భక్తులు ఉప వాస దీక్షలు చేసి ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేకమైన నైవేద్యం, తీర్థప్రసాదాలను సమర్పించి భక్తులకు అంది స్తున్నారు ఈ కార్యక్ర మంలో భక్తులు రామ్ నారాయణ గిరుక కేశవ్ గిరుక హర్షవర్ధన్ గాదె రాకేష్ రాజు సన్నీ తదితరులు పాల్గొన్నారు

## కల్లాలు ఏర్పాటు చేయాలి

**రాజమల్ల సుకుమార్**



మంగపేట, అక్టోబర్ 8, సూర్య (మేజర్ న్యూస్): రైతుల ధాన్యం ఆరబెట్టుకోవడానికి కల్లాలు ఏర్పాటు చేయాలని మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజమల్ల సుకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలాలు కష్టపడి పంట పండిస్తే ఆరబెట్టుకోవడానికి కల్లాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన పంటను ఆరబెట్టుకోవడానికి స్థలం లేని కారణంగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ మరియు స్థానిక మంత్రి స్పందించి ధాన్యం ఆరబెట్టుకునే స్థలాలు లేని గ్రామాలకు ఎకరం నుంచి రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి రైతు కల్లాలకు కేటాయించాలని కోరారు.

## పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు మంజూరు చేయాలి

### సిపిఐ కార్యదర్శి ప్రవీణ్ కుమార్

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పలుసార్లు క్రొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, సద్దుల బతుకమ్మ పండుగ పురస్కరించుకొని మహిళలకు 500 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలనికోరారు. భూపాలపల్లి పట్టణంలో భగత్ సింగ్ కాలనీలో పేదలు వేసుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్లను వెంటనే పంపిణీ చేయాలన్నారు. పట్టణంలో ని పలు సమస్యల పైన భవిష్యత్తులో నిరసన కార్యక్రమాలు చేయడానికి సిపిఐ పట్టణ కమిటీ ఎప్పుడు సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాథరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, అస్లాం,లోకిని రమేష్, ఎండి షాబీర్, గద్దం సింహాద్రి, చారి తదితరులు పాల్గొన్నారు.




# కాటారంలో అధికారుల బంది ?

**ముడుపులతో అనుమతులు**
**నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు**
**హడావుడిగా నోటీసులు**
**నోటీసుల మాటున నోట్ల కట్టలు**
**హడావుడిగా కూల్చివేతలు**
**రేగుల గూడెం గ్రామంలో ఆగని అక్రమ కట్టడాలు**

కాటారం, అక్టోబర్ 08, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. రోజురోజుకి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు మాత్రం శూన్యం. అధికారులు స్థానిక నాయకులు మామూళ్ల మత్తులో జోగుతూ భూకబ్జాదారులకు ముందుండి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే వరకు సహకారం



అందిస్తున్నారని వాదనలు బలంగా వినిపిస్తుంది. అక్రమ కట్టడాలపై అనేక కథనాలు వెలువడుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటో ప్రశ్నార్థకంగా మారింది, మామూలు ముందుగానే చేరాయని మా నిర్మాణాలను ఎవరు ఏమి చేయలేరు అని ధీమా వ్యక్తం చేస్తున్నారు అక్రమ దారులు.. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఒక్కొక్క రేట అన్న చందంగా వ్యవస్థ కొనసాగుతుందని,




దేవరంపల్లి శివారులో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణానికి రూ 20వేల నుండి రు.50 వరకు, గంగారం ఎక్స్ రోడ్లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణానికి రూ 30 నుండి రు.80 వేల వరకు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి?? ఈ పరిణామంతో అధికారుల వారి వ్యక్తిగత సిబ్బంది అక్రమా కట్టడాలను అడ్డుకోవడం కంటే వాటి నుంచి పిండుకోవడం పైనే దృష్టి సారిస్తున్నారని ఆరోపణలు కూడా వినపడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాల విషయంలో స్థానిక నాయకులకు, అధికారులకు నిర్మాణాలలో అడ్డుపడకుండా పెద్ద ఎత్తున ప్యాకేజీ ఇచ్చామని కొందరు అక్రమదారులు బహిరంగంగానే చెబుతున్నారని స్థానికులు అంటున్నారు.

# కార్పొరేట్ శక్తులకు రైతుల భూములు

## వ్యవసాయం నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్

గీసుగొండ అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య)దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతుల యొక్క వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి మోడీ ప్రభుత్వం కుట్రలను పడుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్ అన్నారు.కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సిటీ గాంధీభవన్ లో రెండు రోజులపాటు జరుగుతున్న రైతుల జాతీయస్థాయి సమావేశాలకు ఆయన హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 7, 8 తేదీలలో దక్షిణ భారతదేశ 5 రాష్ట్రాల నుండి బెంగళూరు లో ఏస్.కే.ఎం ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశాలో పాల్గొని సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోపించారు.దేశ రైతాంగాన్ని చైతన్యం చేయడానికి భారతదేశ దక్షిణాది రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాలలో జిల్లాలలో ఉన్న రైతు సంఘాలు గ్రామీణ స్థాయిలో రైతులు, దేశవ్యాప్తంగా సంఘటితంగా చేస్తూ వ్యవసాయ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అదేవిధంగా రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టబద్ధత చేయాలని,రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని,రైతులు సేద్యం చేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇస్తూ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వీరికి వర్తింప చేసే విధంగా ఉండాలని,ఢిల్లీ రైతాంగ పోరాటంలో




చనిపోయిన రైతు కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని,వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం వ్యవసాయం నిర్వీర్యం చేయడానికి ఎరువులపై సబ్సిడీలను ఎత్తివేస్తూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయకుండా చూస్తుంది అని అన్నారు.పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నలకు పైన తెలిపిన అంశాలు అమలు చేయకపోవడం నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య,రైతులు పాల్గొన్నారు.

# నాగేంద్ర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

## అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులను

## సత్కరించిన ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చ కులు సముద్రాల సుదర్శనా చార్యులు, ఉప అర్చకులు సముద్రాల శ్రీహర్షలచే మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే





రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.కాగా ఇటీవలే డాక్టరేట్ పట్టా పొందిన దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ సముద్రాల సుదర్శనాచార్యులను అభినందిస్తూ ఎమ్మెల్యే రేవూరి దంపతులు శాలువతో సత్కరించారు. కార్యక్రమం లో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమగాని సౌజన్య, అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, తాటికొండ నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చండి హోమం



గీసుగొండ అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): సేవ, గణేష్ , శ్రీ అంజలి , సెగశ్రీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేడు భవాని మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా పురోహితులచే చండి హోమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవంతంగామూడోవ సంవత్సరం నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆ అమ్మవారి కృప తో నిర్వహిస్తున్నామని,భక్తి శ్రద్ధలతో ఆ అమ్మవారిని నిత్యం ప్రత్యేక పూజలతో పూజిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నాగార్జున శర్మ , గోపి క్రిష్ణ శర్మ ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెక్కొండ తండాలో లక్ష్మీ దేవికి పూజలు



నెక్కొండ, అక్టోబర్ 7: నెక్కొండ తండాలో సోమవారం దుర్గా అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించి భక్తులు పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవ మండపంలో ఆరవ రోజున దుర్గ అమ్మవారిని లక్ష్మీ దేవిగా కొలిచారు. వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు సాగాయి.భవాని మాలదారులు శ్రీకాంత్, రవికుమార్, మహేష్ దంపతులు శ్రీమాన్,రమేష్ తో పాటు బోడ అనిల్, గోపి దంపతులు కుటుంబ సమేతంగా పూజలు చేసారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి


## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అమృతండా గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడ నరసింహ, కంచ ప్రభాకర్, భూక్య శంకర్, బానోతు మంగీలాల్, భూక్య భాస్కర్, అమృతండా మాజీ ఉపసర్పంచ్, బానోతు వెంకన్న, బోడ దన్సింగ్, ప్రవీణ్, మేడి సంతోష్, బాలు, హరి, రాంసింగ్, రాజు, పాపయ్యపేట, అమృతండా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజు, శ్యామ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాత్యాయని అలంకారంలో

# భ్రమరాంబిక దేవి అమ్మవారు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ (8) : హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాం చిన శైవ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు ఆరవరోజు కాత్యాయని అలంకా రములో భక్తులకు దర్శనమిచ్చారు. నవశక్త్యార్చన, దుర్గాసూక్త పారాయణము, శ్రీ లలిత ఖడ్గమాల అష్టోత్తర శతనామార్చన, త్రిశతి, శ్రీ చక్ర అర్చన, మహానైవేద్యము, నీరాజన మంత్ర పుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన బొజ్జ పద్మ భర్త అంద్రు నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త మృతి చెందడంతో తనతో చిన్ననాడు చదువుకున్న తోటి స్నేహితులు ఆమెకు అండగా నిలిచారు. చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలలో 1994-1995 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు చేయి చేయి కలిపారు. మిత్రురాలు పద్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయంను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాల 19941995 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



**పారా ఒలింపిక్ కాంస్య పతాక విజేత దీప్తి జీవన్‌జికి అభినందనలు తెలిపిన కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్: ఇటీవల ప్యారిస్ లో జరిగిన పారా ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన పారా అథ్లెట్ దీప్తి జీవన్ జి కి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అభినందనలు తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావీణ్యను పారా ఒలింపిక్ పతక విజేత దీప్తి జీవన్ జి , తల్లి ధనలక్ష్మి, కోచ్ నాగపురి రమేష్, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా దీప్తి జీవన్ జికి కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దీప్తి జీవన్ జి, నాగపురి రమేష్ లను శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించి దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటారని దీప్తి జీవన్ జి ని కలెక్టర్ ప్రశంసించారు. మరిన్ని అంతర్జాతీయ పతకాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాధికారి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ఘనంగా మొక్క ముడుపు పండుగ



తాడ్వాయి అక్టోబర్ 08మేజర్ న్యూస్ సూర్య: మేడారంలో మొక్క ముడుపు పండుగను పూజారులు,యువజన సంఘం నాయకులు మహిళలు, ప్రజలతో కలిసి మొక్క ముడుపు పండుగను ఘనంగా నిర్వహించారు. మేడారంలో పర్యావరణాన్ని కాపాడుదాం ప్లాస్టిక్ రహిత మేడారంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా యూత్ ఆధ్వర్యంలో నార్లాపూర్ చింతల క్రాస్ వద్ద నుంచి వనదేవతలకు వరకు మొక్కల పండగ,మేడారం, రెడ్డిగూడెం గ్రామస్తులు కలిసి మొక్క ముడుపు పండుగకు శ్రీకారం చుట్టారు. ప్రకృతి ఒడిలో వెలసిన వనదేవతలను దర్శించుకోవడానికి రాష్ట్రాల నుంచి కాక దేశం నాలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తున్నారు.అమ్మవారి సేవ చేయాలను సంకల్పంతో మొక్క నాటి మూడుపూ పండుగను ఘనంగా ఆదివాసి యువత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూజారులు ప్రజలు కలిసి మొక్కలు నాటి పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడు తూ మేడారం వచ్చే ప్రతి భక్తుడు మొక్క ముడుపు పండగపై అవ గాహన కల్పించనున్నారు. మేడారంను పూర్తిగా చెట్లతో పచ్చదనం తో కళకళలాడే విధంగా తీర్చిదిద్దే అందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు యూత్ సభ్యులు పూజారులు తెలిపారు.ప్లాస్టిక్ నివారణ కోసం మొక్కలు ప్రతి ఒక్కరు నాటాలి అన్నారు. కుటుంబ సభ్యులతో వనభోజనాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పూజారులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండ కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ సంబురాలు మంగళవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన మహిళా ఉద్యోగినులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగినులు వారి పిల్లలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పండుగ వేడుకలు మహిళల ఆటపాటల మధ్య అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి.మహిళలు బతకమ్మ పాటలకు చేసిన నృత్యాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాయి. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనదని, పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప పండుగ ప్రపంచంలో ఒక్క బతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. అలాంటి గొప్ప పండుగ వేడుకల్లో మహిళా ఉద్యోగినులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ ఉద్యోగస్తులందరికీ వారి కుటుంబ సభ్యులకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనదని పేర్కొన్నారు. పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం హన్మకొండ జిల్లా కలెక్టరేట్లో అత్యంత వైభవంగా బతుకమ్మ






వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. వేడుకల్లో మహిళా ఉద్యోగులతో కలిసి పాల్గొనడం తనకు ఎంతగానో ఆనందాన్నిస్తుందని పేర్కొంటూ జిల్లాలోని ప్రజలు, ఉద్యోగులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవీ నవరాత్రుల సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.జిల్లాలోని ప్రజలందరికీ దసరా , బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణలోని హనుమకొండ జిల్లాలోని కలెక్టరేట్లో ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుతామని మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని పేర్కొంటూ మహిళా ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్నమనేని జగన్మోహన్రావు మాట్లాడారు. ఉత్తమంగా పేర్చిన బతుకమ్మలకు అతిథులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నీలిమ రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డి అర్ ఓ గణేష్ ,కలెక్టరేట్ ఎ ఓ సత్యనారాయణ, ట్రేసా అధ్యక్షులు భాస్కర్, జిల్లా అధికారులు లలితా దేవి,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్,జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ. ఉద్యోగ సంఘాల నేతలు బైరి సోమయ్య, డాక్టర్ ప్రవీణ్, పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్, శ్యాంసుందర్, కత్తి రమేష్, సారంగపాణి, మోయిస్, లక్ష్మీప్రసాద్, రాజ్యలక్ష్మి ,శ్రీలత, పావని , రజీత, సరస్వతి, యమునా, రాజమణి, రజిత,శ్రీవాణి, కల్యాణి,గ్రేస్, శిరీష, కల్పన ,మంజుల ,స్వాతి, మాధవి, పద్మజ, సంధ్యారాణి, ఫాతిమా తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి



**భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అమ్మవారికి ఎమ్మెల్యే దంపతుల పూజలు**

గణపురం అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: దుర్గామాత ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు.మండలంలోని బుద్ధారం గ్రామంలో రామాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారికి మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పద్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సమర్థవంతంగా శుద్ధమైన నీటిని ప్రజలకు అందించాలి



**ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించాలి**

**సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**గాంధీనగర్ మిషన్ భగీరథ ప్లాంట్ పరిశీలన**



గణపురం అక్టోబర్08 మేజర్ న్యూస్ సూర్య: సమర్థవంతంగా శుద్ధమైన నీటిని అందించాలని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగు నీరు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని, గాంధీ నగర్ నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ప్రతి రోజు జరుగుతున్న నీటి సరఫరా, మంచినీటి పరీక్షల నిర్వహణ, నీటి శుద్ధి ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించేందుకు ఈ కేంద్రం నుండి ప్రతి రోజు 30 ఎం.ఎల్.డి నీటిని గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి భూపాలపల్లి మండలాల్లో 196 ఆవాసాలకు శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొల్ల బుద్దారం శుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 9.ఎం.ఎల్.డి నీటిని మల్హర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ఆవాసాలు కలిపి మొత్తం 15 ఆవాసాలకు, కోనంపేట నీటి శుద్ధి కేంద్రం నుండి మల్హర్, భూపాలపల్లి మండలాల్లోని 23 ఆవాసాలకు సురక్షిత శుద్ధి చేసిన మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు.ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించడం ప్రధాన బాధ్యతని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రిజర్వాయర్ల నుండి తీసుకున్న నీటిని నీటి శుద్ధి కేంద్రాల్లో శుభ్రపరచి, అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సరఫరాలో ఇబ్బందులు వస్తే ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. సెంట్రల్ లాబ్ ఏర్పాటు ద్వారా జిల్లా పరిధిలోని అన్ని నీటి శుద్ధి కేంద్రాల పరీక్షలు నిర్వహణకు సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి రోజు క్రమం తప్పక మంచినీటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణ వివరాలు రిజిస్టర్లలో నమోదులు పరిశీలించారు. ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణాల్లో మంచి నీటి పైపు లైన్లు దెబ్బతింటున్నాయని ఆయా శాఖల అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టే సమాచారాన్ని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు రహదారుల నిర్మాణాల ప్రతిపాదనలు రూపకల్పనలో మిషన్ బగీరథ వ్యయాన్ని చేర్చాలని సూచించారు. మంచినీటి సరఫరాకు అవసరమయ్యే నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి వివిధ అంశాలను పర్యవేక్షించి, సమర్థవంతమైన నిర్వహణ అలాగే నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ ఈ ఈ మాణిక్యాలరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నళిని, డిఈ సంధ్యారాణి, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

### ఎల్లాయగూడెంలో ప్రత్యేక పూజలు

చెన్నారావుపేట అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): శ్రీమహాలక్ష్మి అవతారంలో దుర్గాదేవి అమ్మవారు మంగళవారం ఎల్లాయగూడెం గ్రామంలో దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మంచోజు సుజాత వెంకటేశ్వర్లు, వారి కుమార్తె మానసవీణ, బెజ్జంకి ఝాన్సీ రాణి, బోనాల ప్రియాంక, మంచోజు మనోజ్ కుమార్, జైహింద్, బత్తిని శ్రీకాంత్, రాజేష్, అరుణ్ కుమార్, నల్ల రాకేష్, బొమ్మెర పోయిన గణేష్ లు పూజలో కూర్చున్నారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## భవాని మాత అలంకరణలో అమ్మవారు



చెన్నారావుపేట అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): భవాని మాత అలంకరణలో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో దుర్గాదేవి అమ్మవారిని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రిలు భవాని మాత అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గాదేవి అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

# సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ఏర్పాట్లను చేయాలి

### చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్



చెన్నారావుపేట అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): ఈనెల 10వ తేదీన గురు వారం సద్దుల బతుకమ్మ వేడుకలకు గ్రామాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సద్దుల బతుకమ్మ సంబరాలపై గ్రామాల స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో సద్దుల బతుకమ్మను పురస్క రించుకొని మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాలలో, బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రదేశాల వద్ద లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రోడ్లకు ఇరువైపుల పిరమిట్లు కొలిపే సిరీస్ లైట్లను అమర్చాలన్నారు. అంతేకాక సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దగ్గరుండి పండుగ వేడుకలను జరిగే విధంగా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఎస్ఐ రాజేష్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు మంగీలాల్, మంజిలాల్, రాధిక, పంచాయతీ కార్యదర్శులు చేరాలు, రాజ్ కుమార్, రాజు, నిట్టు, వికాస్, అవినాష్, మహేష్, ఉష, మమత, జ్యోతి, స్వరాజ్యం, అనిత, శ్యాం ప్రసాద్, శ్యామ్, శ్రీనాథ్, రంజిత్, నరసింహ రాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ టవర్స్ లో అగ్నిప్రమాదం

### జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఫైర్ స్టేషన్ ఉన్న ఏం చేయలేని పరిస్థితి





మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం మంగళవారం చోటుచేసుకుంది పట్టణంలోని కంకర బోర్డు కాలనీ సమీపంలో గల ఎస్వీ టవర్స్లోని ఒక పోర్షన్లో మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్మెంట్లో ఉన్న వ్యక్తులు పరుగులు పెట్టారు. స్థానికులు ఫైర్ స్టేషన్కు సమాచారం అందించినా వారు వచ్చి గంట కు పైన అయినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని . అపార్ట్మెంట్కు ఫైర్ స్టేషన్ కు మధ్య 500 మీటర్ల దగ్గర్లో ఉన్న ఎస్వీ టవర్స్ లోనే జరుగగి నా కొద్దిసేపటికే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలంలో ఉన్నా మంటలు ఆర్పే ప్రయత్నం చేయలేకపోయారని అపార్ట్మెంట్ వాసులు వాపోయారు.


# ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 08, మేజర్ న్యూస్: ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళ వారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కుడా పరిధిలోని చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్ మండలాల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే ప్రక్రియపై తహసిల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, రెవెన్యూ, నీటి పారుదల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుడా పరిధిలోని ఈ మూడు మండలాల చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు మొత్తం 7433 వచ్చాయని, ఇందులో భాగంగా 633 సర్వే ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన 6 వేల 8 వందలు పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని, గ్రామాలు, మండలాల వారీగా ట్రాకింగ్ షీట్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండల స్థాయిలో యాక్షన్ ప్లాన్ ను రూపొందించు కోవాలని, సర్వే నంబర్ ల వారీగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రక్రియపై ప్రత్యేక దృష్టి



సారించాలని, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. వీడియో



కాన్ఫరెన్స్ లో ఈడీఎం గౌతమ్ రెడ్డి, మూడు మండలాల తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమం పై సమీక్ష సమావేశం



వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 8 మేజర్ న్యూస్(సూర్య): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి,డీసీపీ రవీందర్,డివైసి సత్య వాణి,జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి లు మంగళవారం సి.యం కప్ టార్చ్ రిలే సందర్భంగా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి మాట్లాడుతూఈనెల 16 న నిర్వహించబోయే సీఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమం పురస్కారించుకొని సంబంధిత అధికారులు,డిస్ట్రిక్ట్ ఒలంపిక్ అసోసియేషన్ ఇతర స్పోరట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్,సెక్రటరీలతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టార్చ్ రిలే లో ఆయా అధికారులు నిర్వర్తించవలసిన పనులను, చేయవలసిన ఏర్పాట్ల గురించి వివరించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా అధికారులైన బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పాలత రెడ్డి,జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి,సంబంధిత శాఖల అధికారులు,వరదరాజేశ్వర్ రావు వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్, కైలాష్ యాదవ్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ,వెంకన్న వరంగల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్, రఘువీర్ వరంగల్ జిల్లా వ్యాయామ సంఘ సెక్రటరీ, సారంగపాణి ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ,శ్యామ్ సెక్రెటరీ వరంగల్ జిల్లా కోకో అసోసియేషన్,ఇతర క్రీడా సంఘాల బాధ్యులతో సిబ్బంది పాల్గొన్నారు.




## ఈ నెల 9న కలెక్టరేట్ లో బతుకమ్మ సంబురాలు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అర్బన్, అక్టోబర్ 8 ,మేజర్ న్యూస్: జనగామ జి ల్లాలోని సమీకృత కలె క్టర్ కార్యాలయంలో ఈ నెల 9 వ తేదీ సా యంత్రం 4 గంటలకు బతుకమ్మ సంబురా లను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొనాలని, వివిధ శాఖల వారీగా పేర్చిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేస్తామని తెలిపారు.

# మెగా జాబ్ మేళా... మెగా సక్సెస్

**2,500 మందికి పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు**

**375 మందికి ఉద్యోగాలు, 612 మందికి ఇంటర్వ్యూలకు**

**అవకాశాలు అందించిన మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ**

**దసరా పండుగ కు మీ కుటుంబసభ్యులకు ఉద్యోగం పొంది**

**బహుమతి గా ఇవ్వండి**

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్8,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో త్రిడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారం తో మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఏబీ ఫంక్షన్ హాల్ నందు నిరుద్యోగ యువతకై మెగా జాబ్మేళాను నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. శనివారం ఉదయం పది గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్మేళాకు ముందుగా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా 45 పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి



ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. ఈ మెగా జాబ్మేళాలో ఉద్యోగం సాధించిన యువతకు వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందజేసారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాబ్ మేళాకు తరలివచ్చిన



యువతను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... యువత తలుచుకుంటే సాధించాలేనిదంటూ ఇది లేదు అన్నారు.. అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని యువతకు వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకొని ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో ఎంతో మంది మేధావులు, వ్యాపారస్తులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారు. ఇలాంటి వ్యక్తులను అదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగిపోవాలని ఎస్పీ తెలిపారు. అనంతరం ఈ జాబ్మేళాలో పాల్గొన్న యువతకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. అందులో 25 మంది ఏజెన్సీ ప్రాంతం వారికీ ఉద్యోగాలు దక్కడం హర్షనీయం. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, హెచ్. ఆర్ మరియు వివిధ కంపెనీల సమన్వయ కర్త చందర్ కృష్ణతో పాటు వివిధ కంపెనీ చెందిన హెచ్.ఆర్, యువత పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి నవంబర్ 6 లోపు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ నమోదు గడువు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్8,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేదీ29.3.2025 న ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదు పై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు.ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు,పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా



తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1,2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట బద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ఛ్ఫ్ౖెజ్ఞ్చుజ్ఞ్చు.ఱజీఛి.జీ అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకుంటారని తెలిపారు.ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల , ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు , అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్ గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు.అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారులు నరసింహారావు, అలివేలు, కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ముద్దుబిడ్డ దీప్తి జీవంజి

## గురు, శిష్యురాలు ఇద్దరు వరంగల్ వాస్తవ్యులే కావడం గర్వ కారణం కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్8 మేజర్ న్యూస్( సూర్య): వరంగల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్లో మంగళవారం ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్,పారాలింపిక్స్ లో కాంస్య పథకం సాధించిన జీవంజి దీప్తి లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను మర్యాదపూర్వకంగా





కలిసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ ముద్దుబిడ్డ దీప్తి జీవంజి పారాలింపిక్స్ లో పథకం సాధించడానికి కృషిచేసిన గురువు,శిష్యురాలు ఇద్దరు వరంగల్ వాస్తవ్యులే కావడం గర్వకారణం అన్నారు.భారతదేశ క్రీడా రంగంలో వరంగల్ పేరును చాటి చెప్పారు అన్నారు.వరంగల్ జిల్లా వాసులైన వారిరువురూ క్రీడలకు అణిముత్యాలు లాంటి వారు అని, వారు ఎంతో మంది యువతకు స్ఫూర్తి దాయకం కావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. వారి వెంట డి వైఎస్ ఓ సత్యవాణి,కైలాష్ యాదవ్ సెక్రటరీ వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్,శ్రీశైలం వరంగల్ జిల్లా కోకో అసోసియేషన్ సెక్రటరీ, వరంగల్ జిల్లా క్రికెట్ కోచ్ సుమన్ తదితరులు ఉన్నారు.

# శాసనమండలి ఎన్నికలకు ఓటర్ నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయులు శాసనమండలి ఎన్నిక సందర్భంగా ఓటర్లు నమోదుకు ఎన్నికల సంగం నోటిఫికేషన్ జారీ చేసినందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచితంగా



అందచేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ధర్మసాగర్, అక్టోబర్ 08 ,మేజర్ న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపి విభాగంతో పాటు వైద్యులు, సిబ్బంది వివరాలను వైద్యులను అడిగి తెలుసు కున్నారు. వాటికి సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, టీకా గది, పేషంట్స్ వార్డ్, ఆరోగ్య కేంద్రం పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు, వారి సహాయకులతో అక్కడ అందుతున్న వైద్య సదుపాయాలను గురించి కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలను అందించాలన్నారు. మందుల కొరత చూసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుక రావాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోళ్లను సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అర్బన్, అక్టోబర్ 08, మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ₹అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రైజ్వాన్ బాషా వరి ధాన్యం కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని, ఇందులో దాదాపుగా 55 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వివరించారు. జిల్లాలో 180 దొడ్డు రకం, 116 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం



ధాన్యంపై 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48 గంటల్లో రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు. రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి జే ఎన్(సి- కోర్సు) 1, 2, 3, 4అని, సన్న రకానికి జే ఎన్(ఎస్ - సన్నాలు) 1, 2, 3, 4అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారు ఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని తెలిపారు. దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు. ఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేరు వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని, ధాన్యం తేమ శాతం 17గా ఉండాలని, వానల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డిఓ వసంత, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, డీఎం సివిల్ హాతీరాం, ఇతర సంబంధిత అధికారులు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఏటూరునాగారం, అక్టోబర్08( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రంలో గల సాయిబాబా దేవాలయం లో, రామాలయం లో, కన్యకా పరమేశ్వరీ ఆలయ ప్రాంగణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు.6 వ రోజు అమ్మవారిని కొన్ని లక్షల రూపా యలతో అలంకరించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూజకు విచ్చేసిన మహిళా భక్తులకు అన్నప్రసాదం ఆయా దేవాలయం లో, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సాయిబాబా దేవాలయం లో బానుప్రకాశ్ శర్మ, రామాలయం లో నాగేశ్వరరావు శర్మ, కన్యకా పరమేశ్వరీ ఆలయ ప్రాంగణంలో రాధాకృష్ణ శర్మ ఘనంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు.సాయిబాబా దేవాలయం లో అమ్మవారిని పదకొండు లక్షల నూట పదహారు రూపాయలు, రామాలయం లో అమ్మవారిని ఆరు లక్షల ఐదు వందల పదహారు రూపాయలు, కన్యకా పరమేశ్వరీ నిర్మాణ ప్రాంగణంలో ఎనిమిది లక్షల రూపాయలతో అత్యంత సుందరంగా అలంకరించారు. కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, సెక్రెటరీ సతీష్ కుమార్, కోశాధికారి చిందుకూరి



వెంకటరావు, రాజశేఖర్, కడివండి నరసింహ చారి, మాధరి తిరుపతి, బచ్చు సత్యనారాయణ, బొల సాని గౌడ్ శంకర్, గంజి స్వామి, రామకృష్ణ, పోలినేని సంపత్ రావు, చెన్న రాంబాబు, ఎగ్గడి జగదీష్, వెలగందుల మాధవ్, బచ్చు స్వాతి,, రూప, సుగుణ, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మహాలక్ష్మి అవతారంలో దుర్గామాత



గోవిందరావుపేట, అక్టోబర్ 8 (మేజర్ న్యూస్ సూర్య) : దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గత ఆరు రోజులుగా అమ్మవారు పలురూపాలలో భక్తులకు దర్శనమిస్తుండగా ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులు దుర్గామాతను మనస్ఫూర్తిగా కొలిచారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో కొలువుదిరిన దుర్గామాతలను భక్తులను ఉదయం నుండే ప్రత్యేక పూజలు నడుమ నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.



## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం

# కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

### వరంగల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కన్నం సందీప్

చెన్నారావుపేట అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కన్నం సందీప్ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎనిమిది పార్లమెంట్ సీట్లను గెలుచుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపకంగా వేలకోట్ల ఆదాయంను కేంద్రానికి పంపబడుతుందని హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ నగరానికి దీటుగా తీర్చిదిద్దే విధంగా పర్యాటక పరంగా ఆరోగ్యపరంగా ఐటి పరంగా వాణిజ్యపరంగా అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.



మూసి నదిని సుందరీకరించడం వలన ప్రజలు ఆరోగ్యపరంగా పర్యటకపరంగా హైదరాబాద్ నగరం గొప్ప గుర్తింపు వస్తుందని రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా కేంద్ర ప్రభుత్వం నుండి కూడా నిధులు తీసుకురావాల్సిన బాధ్యత బిజెపి నాయకుల పై ఉందన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు విమర్శలను మానుకోవాలన్నారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది

### భావితరాలకు స్ఫూర్తిగా పండుగ జరుపుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర కలెక్టర్ రాహుల్ శర్మ


### కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

భూపాలపల్లి , రూరల్ అక్టోబర్ 08, మేజర్ న్యూస్ సూర్య : పూలను పూజించే గొప్ప సంస్కృతి మనదేనని తెలంగాణ రాష్ట్రంలో పూలను ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యనారాయణతో కలసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారు చేసిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర





సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లుమాట్లాడుతూ, తెలంగాణ పండుగల్లో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక ఈ బతుకమ్మ అని అన్నారు. పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని ఈ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని తెలిపారు.బతుకమ్మ పండుగ ఎంతో గనమైన పండుగని ఈ పండుగ మన తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. ఆడపడుచులు బతుకమ్మ పండుగ ను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతుందని,బతుకమ్మ పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# గ్రామసభల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి

### ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

తాడ్వాయి అక్టోబర్ 8మేజర్ న్యూస్ సూర్య: గ్రామంలో గల అపరిష్కృత సమస్యలు పరిష్కరించడానికి గ్రామ సభల ద్వారా పోలీసులు కృషి చేస్తారని ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి సూచించారు.మంగళవారం కామారం గ్రామపంచాయతీ లో గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు.ఈ సభలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశానుసారముతో ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తామని ఆ గ్రామంలో గల సమస్యలు తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు.కామారంలో గల రోడ్ల ఏర్పాటు,విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని వెంటనే






సంబంధిత అధికారులకు సమాచారం అందించమని వారు వెంటనే స్పందించారని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎస్ఐ వివరించారు .ఈ కార్యక్రమంలో కామారం గ్రామస్తులు మహిళలు, యువతి,యువకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు ఉన్నారు.. మావోయిస్టులకు మాజీలు సహకరించవద్దు ఎస్ఐమావోయిస్టులకు మాజీ మిలిటెంట్లు సహకరించవద్దు.అని ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి. సూచించారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో గల మాజీ మిలిటెంట్ల తో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ప్రస్తుత పరిస్థితులలో మావోయిస్టులపై నిషేధం ఉందని గుర్తు తెలియని వ్యక్తులు అపరిచితులు మీ గ్రామంలోకి వస్తే వెంటనే సమాచారం అందించాలని , మావోయిస్టులకు సహకరించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మిలీటెంట్ లు తదితరులున్నారు.



# బిట్స్ లో ఆయుధ పూజ

నర్సంపేట అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని లక్నెపల్లి బిట్స్ కళాశాలలోని మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ముందస్తుగా మంగళవారం విభాగంలోని వివిధ పరికరాలకు ఆయుధ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిహరన్, డీన్ ఫణీంద్ర, హెచ్ వోడీ రాధాకృష్ణ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ ను ఢీ: కొట్టిన ద్విచక్ర వాహనం

### ఒకరికి తీవ్ర గాయాలు



చెన్నారావుపేట అక్టోబర్ 8 (సూర్య మేజర్ న్యూస్): సైకిల్ ను ద్విచక్ర వాహనం ఢీ:కొట్టిన సంఘటన చెన్నారావుపేట గ్రామ శివారులో చెన్నారావుపేట- నెక్కొండ ప్రధాన రహదారిపై మంగళ వారం చోటుచేసుకుంది. జల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రబ్బాని ద్విచక్ర వాహనంపై జల్లి గ్రామం నుండి చెన్నారావుపేటకు వస్తున్నాడు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన మండల మల్లయ్య తన మొక్కజొన్నలను ఆరబోసుకొని సైకిల్ పై చెన్నారావుపేట వైపు వెళ్తున్నాడు. చెన్నారావుపేట గ్రామ శివారు లోకి రాగానే మహమ్మద్ రబ్బాని తన ద్విచక్ర వాహనంతో వెనకాల నుండి సైకిల్ ను ఢీ: కొట్టాడు. ఈ ప్రమాదంలో సైకిల్ నుజ్జునుజ్జు అయింది. మండల మల్లయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం కు తరలించగా అక్కడి నుండి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మండల మల్లయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



గోవిందరావుపేట, అక్టోబర్ 8 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం మహిళా అధికారులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో కార్యాలయం ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాలలో భాగంగ మండల ప్రజాపరిషత్ కార్యాలయము నందు మహిళా ఉద్యోగులతో బతుకమ్మ సంబరాలు కార్యక్రమము ఎంపీడీవో జి జవహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నీటి కాలువలో బతుకమ్మ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు శ్రీమతి కే సాయి దుర్గ లక్ష్మీ సూపరిండెండెంట్, ఏ ప్రసూన ఏపీవో, ఈజీఎస్, మహిళా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## దుర్గామాత ప్రతిష్ట ఉత్తమ మండపాల అవార్డులో

# వల్లభ్ నగర్ కు మొదటి బహుమతి

నర్సంపేటఅక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని వల్లభ్ నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఇదే ప్రాంతానికి చెందిన నాళ్కాం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత ను ప్రతిష్ట చేసి పూజలు నిర్వహిస్తున్న ఉత్తమ మండపాలకు అవార్డులను ఇచ్చే కమిటి మంగళవారం మల్లంపల్లి రోడ్డు లోని ఈ దుర్గామాత మండపాన్ని సందర్శించి అద్భుతంగా నిర్మించారని తెలిపి , దీనిని ఉత్తమ మండపంగా ఎంపిక చేసి ప్రథమ బహుమతిని నాళ్కం విజయ్ కుమార్ కి కమిటి అవార్డు ను అంద జేశారు.ఈ కార్యక్రమంలో టిపిపిసి మెంబర్ పెండెం రామానంద్ , నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ , పట్టణ రమణ మూర్తి, పట్టణ ఎస్ ఐ లు రవికుమార్ , అరుణ్ కుమార్ దిలీప్, న్యూ ఫ్రెండ్స్ యూత్ కమిటి, సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## మత్తు వాహనదారులు నలుగురికి సమాజ సేవ శిక్ష

వరంగల్ లీగల్: అక్టోబర్ 8: మేజర్ న్యూస్(సూర్య): మద్యం సేవించి వాహనాలు నడిపిన లకావత్ చంప్లా,భూక్యా కొమురల్లి,నాయిని నరేష్,మర్రి చలపతి లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే. విద్యాసాగర్ రావు మంగళ వారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో ఆది ,సోమవారాల్లో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు. శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. సదరు వ్యక్తులను కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి కుమార్ కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## శ్రీ మహాలక్ష్మి రూపంలో దుర్గామాత

### అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



గణపురం అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 5వ రోజు దుర్గామాతను శ్రీ మహాలక్ష్మి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. మండల కేంద్రంలో బొద్దుల ప్రణీత శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు వినయ్ తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## మృతుని కుటుంబానికి కానిస్టేబుల్ ఔదార్యం



చిట్యాల, అక్టోబర్ 8 మేజర్ న్యూస్: మృతుని కుటుంబ సభ్యులకి స్థానిక సిఐ వద్ద పని చేస్తున్న కానిస్టేబుల్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన బుర్ర మహేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిఐ గన్ మెన్ పులి అశోక్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి నిరు పేద బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహిందర్ జి

ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 8 (మేజర్ న్యూస్) : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ మహిందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ నేతృత్వం, టిఎన్జిఓఎస్ ఆద్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ బతుకమ్మ ఉత్సవంలో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్ కు పండుగ శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బతుకమ్మ





పండుగలో కనబడుతున్నాయి. బతుకమ్మ అంటే ఒక శక్తి. శక్తిని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నాము. ప్రతిరోజూ మహిళలకు ఒక పండుగ రోజు కావాలన్నారు. ఈ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర సంపత్ రావ్, జిల్లా కల్లెక్టరేట్ ఎఓ. రాజుకుమార్, ములుగు తాసిల్దారు విజయ్ భాస్కర్, డిడబ్ల్యు ఓ శిరీష , టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్య అసోసియేషన్ అద్యక్షులు రాజేశ్వర్ 0రావు, కోశాధికారి లాల్ నాయక్, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన చిట్యాల మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీం



పెద్ద వంగర అక్టోబర్ 08సూర్య మేజర్ న్యూస్ చిట్యాల గ్రామంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు చేపించిన పంచాయతీ కార్యదర్శి రాజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలక్ట్రిసిటీని,ఎల్ఈడీ లైట్లు ఫిక్స్ చేపించడం జరిగింది సద్దుల బతుకమ్మ గ్రామం లోని హై స్కూల్ గ్రౌండ్ లో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కరోబార్ శ్రీకాంత్ మరియు గ్రామ సీనియర్ నాయకులు దేశెట్టి వెంకట నారాయణ పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి చేయూత



ఇనుగుర్తి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు సతీమణి రామతార ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దశ దినకర్మకు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఛైర్మెన్ చిలువేరు సమ్మిగౌడ్ ఇద్దరూ చెరో క్వింటా బియ్యం పంపించడంతో రెండు క్వింటాల బియ్యంను పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,కూటికంటి మధు,బొబ్బిలి మహేందర్ రెడ్డి,నాగేల్లి వెంకన్న,వేముల శ్రీనివాస్,లింగయ్యలు బాబురావు కుటుంబానికి అందజేశారు.

## మెగా జాబ్ మేళా కు తరలిన యువత



కురవి అక్టోబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు సీరోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల నుండి ఎస్సై నగేష్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు తరలి వెళ్లారు..

# పి హెచ్ సి లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..





**- భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చిన పి.హెచ్.సి సిబ్బంది**

**-ఆడి పాడిన డాక్టర్లు,నర్సులు ఏ ఎన్ యం లు మరియు ఇతర సిబ్బంది**

**-తెలంగాణ జీవన విధానానికి, సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ**

**-ప్రకృతిలో లభించే తీరొక్క పువ్వులతో దేవుడిని ఆరాధించే పండుగ బతుకమ్మ**

**-ఆడపిల్లల జీవితం రంగు రంగులుగా సంతోషంగా ఉండాలని గౌరీ దేవిని పూజిస్తారు**

**-గంధం పల్లి పి.హెచ్.సి డాక్టర్ విజయ్ కుమార్**

బయ్యారం అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): యావత్తు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ ఎంతో భక్తిశ్రద్ధలతో మొదటి రోజు నుండి ఆఖరి పథకం వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ ప్రారంభమైన నుండి రాష్ట్రమంతా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి, అలాంటి వేడుకలే మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి ప్రభుత్వ దవాఖాన లో జరిగాయి. డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హాస్పిటల్ మొత్తాన్ని పూలవనంగా మార్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి పి హెచ్ సి సిబ్బంది తో బతుకమ్మ సంబరాలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది మన తెలంగాణ పండుగ మన పండుగను మనం జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయామని, తెలంగాణ జీవన విధానానికి సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగని, ప్రకృతిలో లభించే తీరొక్క పువ్వులతో దేవుడిని ఆరాధించే పండుగ బతుకమ్మని వారన్నారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ ఎలాగైతే రంగు రంగు పూలతో బతుకమ్మను పెర్చుతామో ఆడపిల్ల జీవితం కూడా అలాగే రంగు రంగులుగా సంతోషంగా ఉండాలని గౌరీ దేవిని పూజిస్తూ బతుకమ్మని చేసుకుంటామని,ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు జరుగుతుందని ఒకొక్క రోజు జరిగే బతుకమ్మకు ఒక్కోక్క పేరు ఉంటుందని, మేము ముక్యంగా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తాము కాబట్టి ఆ తిరొక్క పూలల్లో ఎన్నో రకాల ఔషాదాలు ఉంటాయాని ఆ ఔషాదాలన్నీ నీళ్లల్లో కలిసి అందులో ఉన్న క్రిమి కిటకాలు చనిపోయి ఆరోగ్యానికి మేలు చేస్తాయని అందుకే ప్రతి సంవత్సరం ప్రభుత్వ దవాఖానలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ఉన్న డాక్టర్లు, నర్సులు, ఏ ఎన్ యం లు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా లో బీజేపీ గెలుపు అభివృద్ధి కే ప్రజల పట్టం



**బి.జే పి సభ్యత్వ నమోదు కార్యక్రమం తొర్రూరు లో కార్యక్రమం లో పాల్గొన్న లేగా రాం మోహనరెడ్డి పూసాల శ్రీమాన్**

**సభ్యత్వ నమోదు కార్ర్యమం లో పల్లె కుమార్**

తొర్రూరు అక్టోబర్08 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా ఈ రోజు తొర్రూరు లో స్థానిక అంగడి సెంటర్ వద్ద బీజేపీ మెగా మెంబర్ షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అని తెలిపారు.ప్రపంచ అగ్ర ధేశాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థ ను పటిష్టం చేసి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు అని వికసిత భారత్ లక్ష్యం గా మోడీ గారు నిరంతరం కృషి చేస్తున్నారు, బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదు కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అనేక ఉచిత పథకాలను, అమలు చేయలేని హామీలను ప్రజలు నమ్మడం లేదని ఈరోజు ప్రకటించిన ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, హర్యానా లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా,ఉచితానుచిత పథకాలు,ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా ప్రజలు బీజేపీ కి పట్టం కట్టి మరోసారి నరేంద్ర మోడీ గారి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు అని తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్టు రాంబాబు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్ , పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,కక్కెర్ల సురేష్, నరసింహ చారి, భాస్కరా చారి, తదితరులు పాల్గొన్నారు .

## పీఆర్సీని 50 శాతం ఫిట్ మెంట్ తో వెంటనే ప్రకటించాలి

### పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి..




కేసముద్రం, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య): పీఆర్సీని 50 శాతం ఫిట్ మెంట్ తో వెంటనే ప్రకటించాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. అక్టోబర్ 7,8వ తేదీలలో హైదరాబాద్ లో జరిగిన 35వ,రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో కేసముద్రం మండలం నుండి 9 మంది ఉపాధ్యాయులకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది. రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కిన వారిలో...రాపోలు యాకయ్య (రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు), బండారు నరేందర్ (రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు), కోట కనకయ్య (రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు),దాసరి వీరభద్రయ్య (రాష్ట్ర ఉపాధ్యక్షులు), కొలిశెట్టి భాస్కర్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు),కల్లూరి శ్రీనివాస్(రాష్ట్ర ఉపాధ్యక్షులు),దేశ బోయిన వెంకన్న (రాష్ట్ర ఉపాధ్యక్షులు),మేకల సురేష్ నాయుడు (రాష్ట్ర ఉపాధ్యక్షులు), ఏదునూరి అశోక్ (రాష్ట్ర కార్యదర్శి) తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు రావలసిన 5 డిఏ లను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాగా పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో కేసముద్రం మండలం నుండి చోటు దక్కించుకున్న 9 మంది ఉపాధ్యాయులకు పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి సంఘం మండల శాఖ తరపున హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## సీనియర్ డిఎం ని సత్కరించిన బ్రెజిల్ కాలనీ రిటైర్డ్ పెన్షనర్స్ మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



కాజీపేట అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేటలోని డీజిల్ కాలనీ లో గల ఏరియాలో రైల్వేలో సేవలందించి రిటైర్మెంట్ అయిన తర్వాత వాకింగ్ కోసమని లేదా శారీరక శ్రమ కోసం అని మా గురించి ఆలోచించి వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్లు వ్యాయామం కోసం ఓపెన్ చిమ్ములను రైల్వే ఏరియాలో గల పార్కులో ఏర్పాటు చేయించినందుకుగాను సీనియర్ డివిజనల్ మేనేజర్ వెంకట కిరణ్ ని రిటైర్డ్ పెన్షనర్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లయ్య, మేఘరాజు, వెంకటేశ్వర్లు, ఎలుకం కృష్ణ, మధు, సదానందం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన సభను జయప్రదం చేయండి




### - అక్టోబర్ 20న,టియూ సిఐలో ఐఎఫ్టియులో విలీనం..

### -బిళ్ళకంటి సూర్యం ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి..

బయ్యారం అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): గత 40 సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ను అక్టోబర్ 20న ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ )లో విలీనం కానుందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు.ఈ రోజు బయ్యారం మండల కేంద్రంలోని సిపిఐఎంఎల్- మాస్ లైన్ కార్యాలయం ముందు ఐఎఫ్టియు బయ్యారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికుల మద్దతుతో లక్ష సభ్యత్వం వరకు కలిగి ఉన్న ఐ ఎఫ్ టి యు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గ హక్కుల కోసం చాలా చురుకైన పాత్ర పోషిస్తు టి యు సి ఐ కార్మిక వర్గాలకు నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని అన్నారు నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం పై తీవ్రమైన దాడి జరుగుతుందని అన్నారు ప్రపంచీకరణ ప్రైవేటీకరణ తరువాత యజమానులు కంపెనీలు ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికులను ఉద్యోగులను శాశ్వతం కాకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తున్నారని అన్నారు దేశ జనాభాలో 45 కోట్ల కార్మికులు ఉన్నారు వారిలో కేవలం 6 కోట్లు మాత్రమే సంగటిత రంగంలో ఉన్నారన్నారు మిగతా 39 కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికులు కడు దారిద్రంలో జీవిస్తున్నారని అన్నారు కార్మికులకు కనీస వేతనాలు లేవని అలానే ఈఎస్ఐ ఈపీఎఫ్ గ్రాడ్యుటీ పెన్షన్లు లేవన్నారు వీరికి సామాజిక భద్రత లేదు అన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చడం కోసం 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక లేబర్ కోడ్లుగా విభజించి కార్మికు హక్కులను కాలరాస్తున్నారని అన్నారు మోడీ ప్రభుత్వం దేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడం కోసం పని గంటలు పెంచడం కోసం కార్పొరేట్ శక్తులను ఆహ్వానిస్తున్నారని అన్నారు మన హక్కుల సాధన కోసం కార్మికవర్గం ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య ఐ ఎఫ్ టి యు బయ్యారం ఏరియా కార్యదర్శి పూజల లచ్చయ్య ఏరియా కమిటీ సభ్యులు బత్తుల ధనంజయ చిన్నం రమేష్, గుర్రం పూర్ణ జల్లి వెంకన్న ,బత్తుల కృష్ణ ఎస్కే జానీ, గండుగుట్టయ్య నారాయణరెడ్డి, వంగ రవి రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర కార్యవర్గంలోచోటు దక్కిన మండల ఉపాధ్యాయులు

### -పిఆర్ టి యుమండల శాఖ అధ్యక్షులు నరసింహారెడ్డి



నెల్లికుదురు అక్టోబర్ 8 మేజర్ న్యూస్(సూర్య) పిఆర్ టియుటిఎస్35వ కౌన్సిల్ సమావేశాల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నట్లు బానోతు లక్ష్మణ్ తెలిపారు.మంగళవారంమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలోపి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన ఏడుగురు ఉపాధ్యాయులకు దక్కడంతో హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులుగా బానోతు లక్ష్మణ్,శేషు కుమార్,బొమ్మ రాతి సాయిలు,రాష్ట్ర ఉపాధ్యక్షులుగాభూసాని సోమయ్య,కతిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శులుగాగంగుల జనార్ధన్,ఆకుల దేవన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల శాఖ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు,కే రాజు,శ్రీనివాస్,చంద్రశేఖర్,రాజేశ్వర్, ఫణీంద్ర,సంతోష్, సంజీవయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే





మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ పరిశీలించి మున్సిపాలిటీ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, డి ఇ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్దన్, సూర్ణపు సోమయ్య, కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, డౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు మరమ్మత్తులు



కాశిబుగ్గ 08 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన , సరయ్య మరియు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. స్పందించి ఎన్టీఆర్ నగర్ బతుకమ్మ రోడ్డుకు జెసిబి ద్వారా రోడ్డు మరమత్తులు ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తులు చేపించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ వేడుకలు తోటి ఆడపడుచులకు సంతోషంగా లేదని వాపోయారు కాంగ్రెస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండగ సందర్భంగా ఆడపడుచులకు ప్రత్యేకంగా గుర్తింపునిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ కొత్తపెల్లి యాదగిరి.పల్లెపాటి రమేష్. యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్ పాల్గొన్నారు.

## బా ల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో వేములపల్లి విద్యార్థుల ప్రతిభ



మొగుళ్ళపల్లి అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య ) బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు సత్తా చాటి ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి సాధించడం అభినందనీయమని గ్రామ ప్రజలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి లో జరిగిన 69వ, తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో వేములపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయిలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో మూడో బహుమతి గెలుపొందారన్నారు . వివరాల్లోకెళ్తే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేములపల్లి యందు పదవ తరగతి చదువుతున్న పాండవుల నాగరాజు, పాఠశాల పూర్వ విద్యార్థి గుడాల అనిల్ కుమార్ ప్రస్తుతం సికేఎం కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వీరిద్దరూ వరంగల్ ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ జట్టు తరఫున పాల్గొని తెలంగాణ స్టేట్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో తృతీయ స్థానం సాధించిన అనిల్ కుమార్ ను, నాగరాజును జాతీయ స్థాయికి ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజబోయిన భిక్షపతి తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఏ ఏ పీ సి చైర్మన్ మోటబోతుల రజిత , స్టాఫ్ సెక్రటరీ స్టాఫ్ సెక్రటరీ జీ.రవీందర్ రెడ్డి , ఇంచార్జి ప్రధానోపాధ్యా యులు ఎస్. రవీందర్, స్టాఫ్ మెంబర్స్ సి.హెచ్ సత్యనారాయణ, ఎన్. రాజు, ఎస్ యుగంధర్ జి. రాజ్దీప్, ఎండి పాషా, బీ.మార్కండేయ, ఎస్. గోపాల్ సమ్మయ్య ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఏ ఏ పీ సి చైర్మన్ పోచవ్వ అభినందించారు. వేములపల్లి గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారులు, రిటైర్డ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుత్తికొండ సాంబయ్య ఆధ్వర్యంలో , వీరికి నిత్యం శిక్షణనిస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు తెలియజేశారు. వేములపల్లి గ్రామంలోని సీనియర్ క్రీడాకారులందరూ గెలుపొందిన నాగరాజు, అనిల్ కుమార్ ను అభినందించారు.

# వరంగల్ ఎంపి,రాజ్యసభ సభ్యులను కలిసిన దసరా ఉత్సవ కమిటీ





వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 8 మేజర్ న్యూస్( సూర్య)వరంగల్ ఉర్స్ గుట్ట రంగలీల మైదనం బతుకమ్మ,దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ ఎంపి కడియం కావ్య ను,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లను మర్యాద పూర్వకంగా కలిసి దసరా ఉత్సవాల కు ఆహ్వానించారు.ఈ సద్దుల బతుకమ్మ,దసరా ఉత్సవాల లో పాల్గొని మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎంపి కడియం కావ్య ను,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో అత్యంత సంతోషంగా జరుపుకొనే పండుగా సద్దుల బతుకమ్మ,దసరా ఉత్సవాలు అన్నారు.వరంగల్ ఉర్సు రంగలీల మైదానం లో జరిగే సద్దుల బతుకమ్మ కు,దసరా పండుగ నాడు అధిక సంఖ్య లో జనం పాల్గొంటారు కావున అధికారులు దృష్టి లో ఉంచుకొని దసరా ఉత్సవ కమిటీ సభ్యుల కు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు,ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్,కోశాధికారి మండా వెంకన్న గౌడ్,సహ కోశాధికారి వెలిది శివమూర్తి,ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనే రాంప్రసాద్, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):–మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెల్లికుదురు, గూడూర్, కేసముద్రం, మహబూబాబాద్ మండలాల సీఎంఆర్ఎఫ్హా చెక్కులను మంగళవారం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యొక్క నాలుగు మండలలకు గాను మొత్తం 74 లబ్ధిదారులకు చెక్కులను అందజేశామన్నారు. మొత్తం వేల 20లక్షల 85 వేల 500 వందల రూపాయలు కేసముద్రం మండలానికి 16 చెక్కులకు గాను 12లక్షల,3500వేల రూపాయలు, గూడూరు మండలానికి 9చెక్కులకు గాను2,లక్షల31,000 వేల రూపాయలు, మహబూబాబాద్ మండలానికి గాను 26 చేక్కులకు 84లక్షల 7000 వేల రూపాయలు, నెల్లికుదుర్ మండలానికి 23 చెక్కులకు గాను 6 లక్షల43000 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు అలాగే హాస్పిటల్లో ఖర్చులో నిమిత్తం నిరుపేద కాంగ్రెస్ పెద్ద ఎత్తున అండగా నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మహబూబాబాద్ నియోజకవర్గ 4 మండలాల అధ్యక్షులు జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు ఎంపీపీలు పట్టణ పలు వాటిలో కౌన్సిలర్లు చెక్కుల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మాక్షి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి







హనుమకొండ, అక్టోబర్ 08 ,మేజర్ న్యూస్, హనుమకొండ లోని శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవి శరన్నవరాత్రి మహోత్సవం లో భాగంగా మంగళవారం ఆరవ రోజు కాత్యాయని అలంకరణ లో ఉన్న అమ్మవారిని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో యూత్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి మహిపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన దుర్గా మాత పూజలో పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కాడబోయిన మహేష్ కి ఆక్సిడెంట్ అయిన సందర్భంగా మహేష్ ను కలిసి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## శభాష్ షాహెదా..

**-తొలి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు**

**-కష్టపడితే సాధించలేనిది ఏది లేదు**



కురవి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య)కురవి మండలం తిర్మలాపురం గ్రామానికి చెందిన ఎండి. హనీఫ్(ఆర్. ఎమ్. పి)-శమా దంపతుల చిన్న కుమార్తె అయిన ఎండి షాహెదా బేగం కేవలం 8 నెలల వ్యవధి లోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. కష్టపడి ఇష్టంగా ప్రయత్నిస్తే ఏమైనా సాధించవచ్చని షాహెదా నిరూపించారు. మహబూబాబాద్ లోని ట్రైబల్ గురుకులం లో టిజిటి హింది గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన డి ఎస్ సి లో ఎస్.ఏ.హింది లో జిల్లా రెండవ ర్యాంకు సాధించారు. సోదరుని(నజీమ్ పాషా) ప్రోత్సాహంతో భర్త(అక్బర్ పాషా) సహకారంతోనే విజయం సాధ్యమైందని షాహెదా తెలిపారు. 8 నెలల్లోనే 2 ఉద్యోగాలు సాధించినందుకు కురవి మండలవాసులు, గ్రామస్థులు, స్నేహితులు, బంధువులు మరియు గురువులు షాహెదా ను అభినందించారు.

## దుర్గామాతల మండపాల వద్ద మహా అన్నదానం...



మొగుళ్ల పల్లి అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ళ పల్లి మండల కేంద్రంతోపాటు ఇస్సిపేట గ్రామంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా మాత దేవి మండపాల వద్ద కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాలు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి ఏటా దుర్గామాత అమ్మవారి సన్నిధిలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవలలో భాగంగా రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య








హనుమకొండ, సూర్య ప్రతినిధి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్, హన్మకొండ చారిత్రాత్మక వేయి స్తంభాల ఆలయంలోని రుద్రేశ్వర స్వామిని మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం వేయి స్తంభాల ఆలయంలో నెలకొల్పిన దుర్గా మాత అమ్మవారికి ప్రత్యేకంగా నిర్వహించిన గాజుల పూజ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రుద్రేశ్వర స్వామి ఆశీస్సులు, దుర్గా మాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతీ ఒక్కరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు







## శ్రీ కనకదుర్గమ్మ మదన పోచమ్మ దేవాలయంలో ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

పరకాల, అక్టోబర్ 08, మేజర్ న్యూస్, పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6 వ రోజు లక్ష్మి మాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం డాక్టర్ పోతానీ రాజేశ్వర ప్రసాద్, అన్నదాతలు బోయిని పోషాలు, నడిపెల్లి సంపత్ రావు దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్,నాగెల్లి రంజిత్,ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్,కంచం రవితేజ,సత్యం, పింటు,దాసరి సాయి,రాకేష్,వరప్రసాద్ ,శివప్రసాద్,మనోహర్,పప్పులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గామాత



వెంకటాపురం నూగూరుఅక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెంకటాపురం రజక వీధిలోమండలంలోని అన్ని గ్రామాలలో దుర్గ మాత విగ్రహాలను వివిధ రూపాలలో అలంకరించగా భక్తులు అమ్మవారి దీవెనలు పొందారు. మంగళవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాత మండపాలలో భక్తులు ఉపవాస దీక్షలు చేసి ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేకమైన నైవేద్యం, తీర్థప్రసాదాలను సమర్పించి భక్తులకు అంది స్తున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పి హెచ్ సి లో ఘనంగా వేపకాయల బతుకమ్మ



మరిపెడ,అక్టోబర్ 08,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి పూలను పూజించే ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు.మంగళవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.పూల జాతర మన బతుకమ్మ సంస్కృతి సంప్రదాయాలకు పట్టుగొమ్మ అని మన బతుకమ్మ మనదికాని దాండియాను గల్లీగల్లీలో నేర్పుతున్నట్లే మన వారసత్వ బతుకమ్మ ఆటను బడులు,కాలేజీల్లో తప్పనిసరి చేస్తే బాగుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గుగులోతు రవి,వైద్య సిబ్బంది,ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు

## ఆ..ఊరు ఉపాధ్యాయులకు పుట్టినిల్లు



మరిపెడ,అక్టోబర్ 08,మేజర్ మరిపెడ మండలంలోని రాంపురం గ్రామంలో ఇప్పుడు ఆ ఊరు ఎనలేని ఖ్యాతిని గడిచింది.ఎంతో మంది విద్యావంతుల్ని తీర్చిదిద్దింది.ముఖ్యంగా ఆ గ్రామం నుండి ఇటీవల ప్రకటించిన డిఎస్సి ఫలితాల్లో 7 గురుకు ఉద్యోగాలు వచ్చాయి. అందులో 4 గురు మహిళలు, 3గురు పురుషులు ఉన్నారు. అందులో ఒకే ఇంటి నుండి భార్య భర్తలకు ఇద్దరికి ఉద్యోగాలు రావడం తో వారి కుటుంబాల్లో ఆనందంలో మునిగిపోయాయి.మరిపెడ మండలం రాంపురం గ్రామం నుండి ఇటీవలే ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో 7 ఉద్యోగాలు వచ్చిన వారిలో ఒకే ఇంటి నుండి భార్య కారింగుల చైతన్య,భర్త రాంపెల్లి శ్రవణ్ కుమార్ (ఎస్జిటి),మేకల సునీత, (ఎస్జిటి) దుబ్బకుల స్వప్న (ఎస్జిటి),కృష్ణవేణి స్కూల్ అసిస్టెంట్, ఈరగాని రంజిత్ (ఎస్జిటి)బోర రోష కృష్ణ (ఎస్జిటి)లు గా ఉద్యోగాలకు ఎంపికయ్యారు.వీరిని గ్రామస్తులు అభినందించారు.

# ఏ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో బాలగోపాల్ 15 వ సంస్మరణ సభ







## -పౌర హక్కుల నేతకు ఘన నివాళి.
## -ఆదివాసీల ఆత్మ బంధువు బాలగోపాల్.

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 8 సూర్య మేజర్ న్యూస్ పౌర హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి బాలగోపాల్ అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అన్నారు.పౌర హక్కుల నేత బాలగోపాల్ 15 వ సంస్మరణ సభ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం సొసైటి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.పౌర హక్కుల నేతకు ఘన నివాళులు అర్పించారు. బాలగోపాల్ గతంలో న్యాయస్థానం లో తీర్పులు జరిగి, అన్యాయానికి గురైన ఆదివాసీల పక్షాన న్యాయ పోరాటం చేసి రెస్ జ్యూడికేటా అనే న్యాయ సూత్రాన్ని సాధించినట్లు నర్సింహా మూర్తి తెలిపారు. దీని ద్వారా మళ్ళీ కోర్టులో కేసు ఓపెన్ చేసి న్యాయం కోసం పోరాటం చేసే అవకాశం ఉందన్నారు. ఒకే మనిషి ఒకే విలువ ఉండాలని పోరాటం చేశారని అన్నారు. డబ్బు, పలుకుబడి, కులాన్ని బట్టి విలువ ఇవ్వకూడదు అని బాలగోపాల్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు నర్సింహా మూర్తి తెలియజేసారు. ముఖ్య అతిధులుగా సీనియర్ ఉధ్యాయులు ఎట్టి బాబురావు, చింత సర్వేశ్వర్రావు, సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి పాల్గొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎట్టి బాబురావు మాట్లాడుతూ ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల హక్కుల గొంతుక అయి పాలకులను ప్రశ్నించాడని తెలియజేసారు. రాజ్యాంగ బద్ధమైన, న్యాయ మైన శాంతి యుత పోరాటం చేయడం లో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు పాఠాల తో పాటు సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతల పైన పోరాటం చేసినట్లు ఆయన తెలిపారు. అరుదైన గణిత మేధావి అన్నారు. ఆదివాసీ చట్టాలు అయిన 1/70, పెసా చట్టాల అమలు కోసం ఆదివాసీల పక్షాన బాలగోపాల్ పోరాటం చేసినట్లు ఈ సందర్భంగా చింత సర్వేశ్వరావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేలాది ఎకరాల భూములను ఆదివాసీలకు దక్కడానికి బాలగోపాల్ పోరాటమే కారణం అన్నారు. ఆయన జీవిత ప్రయాణం ఎంతో ఆదర్శవంత మైనదని అన్నారు. న్యాయవాదిగా అణగారిన వర్గాల కోసం న్యాయ పోరాటం చేసినట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిలుపుదల చేయాలని బాలగోపాల్ పాదయాత్ర చేసాడని అన్నారు. ప్రతి మనిషికి కనీస మానవ హక్కులు అవసరం అని తుడుందెబ్బ జిల్లా నాయకులు కుచ్చింటి చిరంజీవి అన్నారు. మొట్టమొదటి సారిగా బాలగోపాల్ సేవల గురించి ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేసిన ఏ ఎన్ ఎస్ నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఆదివాసీల పైన వలస గిరిజనేతరుల మూక దాడులు పెరుగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దబోయిన సర్వేశ్వర్రావు మాట్లాడుతూ బాలగోపాల్ చరిత్రను పాఠ్యం శాల్లో పొందు పరచాలని కోరినారు. తద్వారా ఆయన నిస్వార్ధ సేవలు ప్రజలకు తెలిసే అవకాశం ఉందన్నారు. ఈ శాతాబ్దపు చరిత్ర గతిని మార్చిన గొప్ప నాయకుడు అన్నారు. జిఓ 3 ని సాధించుటలో బాలగోపాల్ కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు, వెంకటాపురం మండల కార్యదర్శి చేలే రాజేష్, గొంది కామేష్, ప్రశాంత్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా హామీ లను అమలు చేయాలి.

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శినల్లు సుధాకర్ రెడ్డి.



కురవి అక్టోబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య):ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అమలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు . మంగళవారం సిపిఐ కొరవి గ్రామ శాఖ కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్నా రైతుల పెట్టుబడికి కావలసిన రైతు భరోసా ఇప్పటివరకు జమ చేయకపోవడం శోచనీయమని రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీని బేషరతుగా అమలు చేస్తానని ప్రగల్భాలు పలికిన రేవంత్ ప్రభుత్వం అనేక కుంటి సాకులతో ఇప్పటివరకు కేవలం 50 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ పై మంత్రులు రోజుకో మాట చెప్పడం కాకుండా బేషరతుగా రెండు లక్షల వరకు రుణమాఫీని బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు చేశారు

భారీ వర్షాల మూలంగా తెగిన చెరువుల, కుంటల కట్టలను వెంటనే మరమ్మతులు చేయించి ఎస్సారెస్పీ జలాలచే ఆ చెరువులను కుంటలను నింపి రబీ సీజన్లో రైతుల సాగు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు.కార్యక్రమంలో కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న గ్రామ కార్యదర్శి తురక రమేష్ బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# స్వంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తు.



కురవి మండల కేంద్రము లోని భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ముత్యాలమ్మ కుంట రోడ్డును కురవి గ్రామ వాసి, బొడ్రాయి ప్రధాత పురోహితులు బుక్క వీరన్న స్వంత ఖర్చులతో మరమ్మత్తు చేయించాడు.
రాజకీయాలకు అతీతంగా ఊరికి కష్టమొస్తే తన కష్టంగా భావించే వీరన్నను గ్రామ ప్రజలు అభినందిస్తూ సర్వత్రా హర్షం వ్యక్తంచేశారు.

# బల్దియా లో ఘనంగా బతుకమ్మ వేడుకలు







### పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి,కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 8 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జిడబ్ల్యుఎంసి ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, కార్పొరేటర్లు పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ,గుండు చందన పూర్ణచందర్,ఈదురు అరుణ విక్టర్, జన్ను షిబారాణి, బస్వరాజు శిరీష,దేవరకొండ విజయలక్ష్మి సురేందర్,విజయశ్రీ రాజాఅలీ,పోశాల పద్మ,తూర్పాటి సులోచన,ఆడెపు స్వప్న, బైరాబోయిన ఉమా దామోదర్, బల్దియా సెక్రెటరీ విజయలక్ష్మి,ఉప కమిషనర్ మహిళ ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు,గునుగు పూలు, బంతిపూలు,చామంతులతో అందంగా పేర్చి మహిళలందరూ ఒక చోట కూడి చప్పట్లతో నృత్యాలు చేస్తూ సందడి తో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ బతుకమ్మ పండుగ సందర్భంగా వరంగల్ మహా నగర ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి,పండుగలకు పెద్దపీట వేయడం ముదావహమని అన్నారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక,తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలందరిని ఏకం చేసిన పండగ బతుకమ్మ అని అన్నారు.సద్దుల బతుకమ్మ ఆదుకోవడానికి మహిళలకు ఇబ్బందులు కలుగకుండా బల్దియా తరపున లైటింగ్,డస్టింగ్,బతుకమ్మ విగ్రహాలకు కలరింగ్ తదితర అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. దీనితోపాటుగా దసరా ఉత్సవాలకు కూడా ఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నామని అన్నారు.మహిళలకు ప్రకృతి పూలకు ముడిపడే పండుగ బతుకమ్మ అని అన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మను చేసుకొని గౌరమ్మను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని అన్నారు.మన పూర్వీకులు మనకు ఇచ్చే సాంప్రదాయంలో పూలను చెరువులో నిమజ్జనం చేయడం వల్ల నీటిలోని కలుషితాలు పోయి శుభ్రమవుతుందన్నారు. జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలకు వచ్చిన ఆడపడుచులకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమాన్ని విజయవతం చేసిన కార్పొరేటర్లు,ఉద్యోగులందరికి అభినందనలు తెలియ చేశారు.

# కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ సర్కార్.

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య




కురవి అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య):ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతూ, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య అన్నారు. మంగళవారం కురవి మండలంలోని నేరడ గ్రామము చెల్లగొల్ల లక్ష్మి నగర్, తుడుం ప్రశాంత్, జక్కుల వీరన్న ప్రాంగణంలో సిపిఎం మహాసభ జక్కుల మల్లయ్య, కడియం వినోద అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభల ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను కొండబత్తుల వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం నిర్వహించిన ప్రారంభ సభలో జి. నాగయ్య మాట్లాడుతూ. స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని బయటకు తెచ్చి జన్ దన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైంది అని ప్రశ్నించారు.నల్లధనం రాకపోగా ప్రభుత్వ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేక మంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ఒకవైపున ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ మన దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించలేదని ఆయన అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల నిత్యవసర వస్తువులు నూనెలు పప్పులు ఇతర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారని దీనివలన పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఉండడానికి ఇల్లు లేక, చేతినిండా పనులు దొరకక అద్దె ఇళ్లల్లో ఉంటూ అనేక అవమానాలు పేద ప్రజలు భరిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు కల్పించాలని భారత రాజ్యాంగం స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించ కుండా యువతను, గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తూ జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నప్పటికీ ప్రస్తుతం తన పద్ధతి మార్చుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీన్ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిందని ఆయన తెలిపారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లను మంజూరు చేసి పెంచిన పెన్షన్లను వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు. రేషన్ కార్డులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న, మండల కార్యదర్శి మల్లిడి కోటయ్య, నల్లపు సుధాకర్, పోతుగంటి మల్లయ్య, తగరం తిరుపతి, రాయల మనోహర్, కట్ల కృష్ణయ్యా, జంగం ఉప్పలయ్య, దుస్స వెంకన్న, గండి వెంకన్న, మట్టె ఉపేందర్, కడియం సత్యం, చెల్లగొల్ల మల్లయ్య, నూకల గంగయ్య ఎం కృష్ణమూర్తి, గంధసిరి శ్రీనివాస్, ఎస్డి, ఖాజా పాల్గొన్నారు.

# పేదలకు అండ కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే మురళి నాయక్

### లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మురళి నాయక్



నెల్లికుదురు అక్టోబర్ 8 మేజర్ న్యూస్(సూర్య)కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందనిమహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ అన్నారు.మంగళవారంమహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులుడాక్టర్ భూక్య మురళి నాయక్ మండలానికి23 చెక్కులను లబ్ధిదారులకుఎమ్మెల్యేఅందజేశారు.ఆరు లక్షల 43 వేలరూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వంఅందజేసింది అనిఅన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ కింద నిరుపేదలకు కాంగ్రెస్అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులునాయిని సత్యపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,ఉపాధ్యక్షులుబాలాజీ నాయక్,మాజీ ఎంపిటిసి గుగులోతు నరేష్,గోవర్ధన్,సుందర్ నాయక్,జామ తండా లబ్ధిదారులుభూక్య జోడిహుస్సేన్,తదితరులు ఉన్నారు.

# మహా అన్నప్రసాద కార్యక్రమం

### -నిర్వహించిన జెడ్ కేటగిరి యూత్

### -అన్నప్రసాదదాతగావల్లపు నాగరాజు అనిత

### -అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు



నెల్లికుదురుఅక్టోబర్ 8మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని దుర్గాదేవి మండపంలో శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా విగ్రహ దాత సలుగు హనుమంతు పద్మ,సలుగు సంతోష్ గౌతమి దంపతులు కుటుంబ సభ్యులు శ్రీతన్,శ్రీహా ప్రత్యేక పూజలు నిర్వహించి,జెడ్ కేటగిరి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్న ప్రసాద ధాతగామండల కేంద్రానికి చెందినవల్లపు నాగరాజు అనిత దంపతులునిలిచారు.ప్రసాద కార్యక్రమాన్నిప్రముఖ పారిశ్రామికవేత్తవేముల బాబ్జి చేతుల మీదుగా ప్రారంభం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దుర్గా దేవి ఆశీస్సులుప్రతి ఒక్కరికి కలిగి సుఖ సంతోషాలతోఉండాలనిదుర్గాదేవిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోజెడ్ కేటగిరియూత్ సభ్యులు,ప్రధాన అర్చకులువెలుకూచి చంద్ర ప్రకాష్,ఆర్యవైశ్య సంఘ గ్రామ అధ్యక్షులుచింత సత్యనారాయణ,వెన్నం సుధాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బతుకమ్మ సందడి





హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ నవరాత్రులను పురస్కరించుకొని మహిళా పోలీస్ సిబ్బంది అధికారులు, వారి కుటుంబ సభ్యులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా కలిసి వచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత.



నల్లబెల్లి అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండల కేంద్రంలో శ్రీ వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో హనుమాన్ దేవస్థానం ప్రాంతంలో గల వాగ్దేవి కళ వేదికపై మంగళవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి అవతారంలో అలంకరించి పురోహితులు కడివెండి గణేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసాడు. కార్యక్రమంలో మాచర్ల లత- రమేష్, కడియాల కళ్యాణి- ప్రవీణ్ కుమార్ దంపతులు, భక్తులు గుండాల శ్రీశైలం, శ్రీలత, అలేఖ్య, రమేష్, శ్రీనివాస్ గౌడ్, హరీష్, కళా సంస్థ గౌరవ అధ్యక్షుడు సామల వీరన్న, బొద్దుల సాంబమూర్తి, అధ్యక్షుడు రఘుశాల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి ఉడత నవీన్, కొండ్లె శ్రావణ్, ఉడుత స్వామి, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# డ్యూటి మీట్ పోటీల ద్వారా వృత్తిలో నైపుణ్యం సాధించవచ్చు



## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్,డ్యూటీ మీట్ పోటీల్లో పాల్గోనడం ద్వారా పోలీస్ అధికారులు తమ వృత్తిలో మరింత రాణించగలరని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇటీవల రెండురోజల పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయములో నిర్వహించిన జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో విజయం సాధించిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పతకాలను బహుకరించారు.భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ కమిషనరేట్, ఖమ్మం కమిషనరేట్, భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ఈ నెల మూడవ తేది నుండి మూడు రోజుల పాటు వరంగల్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో నిర్వహించారు. అధికారులు రోజువారి నిర్వహించే విధులకు సంబంధించి 18 విభాగాల్లో పోటీలను నిర్వహించి విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పతకాలను అందజేశారు. ఈ పోటీల్లో రాణించిన అధికారులను హైదరాబాద్‌లో ఈ నెలలో జరిగే తోలి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు పోటీలో పాల్గొంటారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వృత్తిలో నైపుణ్యం సాధించడం ద్వారా నేరస్థులను గుర్తించడం సులభం కావడంతో పాటు నిందితులకు శిక్షలు పడుతాయని, అలాగే బాధితులను న్యాయం చేసినవారమవుతామని సిపి తెలిపారు. కార్యక్రమంలో అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు అనంతయ్య, సురేంద్రతో పాటు ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు ఎస్.ఐలు,ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# మోడీ చేస్తున్న అభివృద్ధికి పట్టం కట్టిన హర్యానా ప్రజలు





## పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు

## పరకాలలో బిజేపి శ్రేణుల సంబరాలు

పరకాల, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ : మోడీ చేస్తున్న అభివృద్ధికి హర్యానా ప్రజలు పట్టం కట్టారని పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు అన్నారు. హర్యానా రాష్ట్రంలో మూడవ సారి బిజేపి ప్రభుత్వం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పరకాల పట్టణంలో బిజేపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీట్లు పంపిణి చేసి జై బిజేపి .... జై మోడి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు మాట్లాడుతూ దేశంలో మూడోసారి ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను దేశ పేరు ప్రతిష్టలను ప్రపంచ పటం పై భారత జాతి గౌరవాన్ని నిలబెట్టారని చెప్పారు. మోడీ చేస్తున్న అభివృద్ధికి హర్యానా ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హర్యాన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో బిజేపి రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, మేకల రాజవీరు, ఓబిసి జిల్లా అద్యక్షులు బెజ్జంకి పూర్ణచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, ములుక ప్రసాద్, గోగుల రాజిరెడ్డి, ముష్క సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, సూర సంతోష్, మార్త రాజభద్రయ్య, సంఘ పురుషోత్తం, దగ్గు విజేందర్ రావు, మారేడుగొండ భాస్కరాచారి, బాబన్న, ఆకుల రాంబాబు, ఆకుల శ్రీధర్, రంజిత్, పావుశెట్టి శ్రీనివాస్, బండి రవి, దార్న నారాయణదాస్ తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన

# వరి, పత్తి తీసుకురావాలి

### డి ఏ ఓ కే.అనురాధ



గీసుకొండ అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కోనయమాకుల రైతువేదికలో రైతులకు వరి పత్తి పంటలపై కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాల్సిన దాన్యం పంటలు ఏ విధంగా ఉండాలో అవగాహన కల్పించారు వరిలో తాలు ఇతర ధాన్యం మిందలు లేకుండా యంత్రాల ద్వారా శుభ్రపరచిన తర్వాతే తీసుకురావాలని సూచించారు. పత్తి ఏరడానికి తెల్లని యూరియా బస్తాలు వాడోద్దని,దానివల్ల పత్తి నాణ్యత దెబ్బతింటుందని సూచించారు. పురుగు మందుల వాడకంలోనూ రైతులు మోతాదు ప్రకారం పంటలపై సూచించిన విధంగా పురుగు,తెగులు పై మాత్రమే వాడాలన్నారు. లేకుంటే ఆహార చక్రంలో పురుగు మందులు ప్రవేశించి క్యాన్సర్ కు దారితీస్తుందని అన్నారు.అనంతరం మండలంలోని ఎరువుల షాపులను తనిఖీ చేసి అమ్మకాలు చట్టబద్ధంగా జరపాలని ,లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక ఏవో హరిప్రసాద్ బాబు, ఏఈఓ లు సంపత్, రజిని ,కావ్య, స్మిత తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

### అమ్మవారికి ఎమ్మెల్యే దంపతుల పూజలు



గణపురం అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య:దుర్గామాత ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని బుద్ధారం గ్రామంలో రామాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారికి మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పద్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

### వారి ఆర్థికాభివృద్ధికే మహిళాశక్తి కాంటీన్లు

### మహిళా శక్తి క్యాంటీన్ల ప్రారంభోత్సవంలో

### ఎమ్మెల్యే గండ్ర ,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని వారి ఆర్థికాభివృద్ధికే మహిళాశక్తి కాంటీన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ను శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయం అందించి ఆదాయాబివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. మహిళా సాదికారతను సాధించే దిశగా రాబోయే 5 సంవత్సరాల్లో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం శిక్షణ ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఇందిరా



మహిళా శక్తి క్యాంటీన్లను కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ పూల పండగ బతుకమ్మ పండుగ

### ములుగు జిల్లా ఎస్పీ శబరిష్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 8 (మేజర్ న్యూస్): తెలంగాణ ఆచార, సంప్రదాయాలకు ప్రతీక మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ అని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు బతుకమ్మ సంబరాలు పురస్కరించుకొని మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా





బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళ పోలీస్ ఆడబిడ్డలందరూ ఆడి పాడి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ సదానందం, మలుగు డిఎస్పి రవీందర్, పసర సీఐ గద్ద రవీందర్, పసరా ఎస్సై అచ్చ కమలాకర్, పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 8 సూర్యా మేజర్ న్యూస్: పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి పథకం ఓ వరమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. వెంకటాపురం తహసిల్దార్ కార్యాలయంలో ఏడుగురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. పెళ్లైన ప్రతి ఒక్క ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి చెప్పారు. ఆదుకుంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల తహసిల్దార్ లక్ష్మి రాజయ్య ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు మన్యం సునీల్ మాజీ ఎంపీటీసీ కొండపర్తి సీతాదేవి మద్దుకూరి ప్రసాద్ చిడెం శివ మురళి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రదినిది అక్టోబర్ 08 మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మని,జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం రాత్రిజిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళ పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా పోలీసు ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులతో ఎస్పీ కిరణ్ ఖరే, ఎస్పీ సతీమణి దిశా ఆటపాటలతో బతుకమ్మ ఆడి సంబరాలు చేశారు. బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో మహిళ పోలీస్ అధికారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పూలనే దేవుడిలా భావిస్తూ బతుకమ్మ ఉత్సవాలు జరపడం కేవలం మన రాష్ట్రంలోనే ఉందన్నారు. పండగ వాతావరణంలో తీరొక్క పూలతో కలర్ ఫుల్ గా జరుతున్న ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ జరుపుకుంటారన్నారు. ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి



తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలను తొలగించాలని గౌరమ్మను ప్రార్థిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బోనాల కిషన్ దంపతులు, భూపాలపల్లి, కాటారం, డిఎస్పీలు ఏ సంపత్ రావు, జి రామ్మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.





## బతుకమ్మ దసరా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ



నల్లబెల్లి అక్టోబర్ (8)మేజర్ న్యూస్ మండల కేంద్రంలో బతుకమ్మ దసరా పండగ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ ఆధ్వర్యంలో మంగళ వారం ఏర్పాట్లు చేశారు. స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు ఏర్పాట్లను పరిశీలించారు. పిల్లలు పెద్దలను టపాసులు పేల్చే సమయంలో దూరంగా ఉంచాలని, గొడవలు జరగకుండా చూడాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శి, ఉత్సవ కమిటి సభ్యులకు సూచించారు. ఆయన వెంట గ్రామ పెద్దలు ఉన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

### 4 సెల్ ఫోన్స్.. 7 వాహనాలు.. 11200 నగదు స్వాధీనం

పరకాల రూరల్ అక్టోబర్ 8 మేజర్ న్యూస్ నడికుడ మండలం పులిగిల్ల గ్రామ శివారు చెరువు సమీపం లో కొందరు వ్యక్తులు మూడు ముక్కలాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పరకాల పోలీసులు అక్కడికి వెళ్లగా చెట్టు కింద 9 మంది మూడు ముక్కలాట ఆడడం జరుగుచున్నది వారు పోలీస్ వారిని చూసి ఐదుగురు వ్యక్తులు పారిపోగా





నలుగురు వ్యక్తులు దొరకడం జరిగింది. దొరికిన వారు బరిగెల వెంకటేష్ .అల్ల. మహేందర్ . కైలాసం .దుగ్యాల వీరన్న లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది.పారిపోయిన వారు .బొమ్మని. ఓదేలు .భాష బోయిన .నాగరాజు . దయ్యల.రాజు .పర్ష. ఎల్లస్వామి ,.దయ్యాల. విష్ణ తప్పించుకొని పారిపోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నాలుగు సెల్ ఫోన్లు ఏడు ద్విచక్ర వాహనాలు ఒక ఆటో 11200 నగదు పేకాట ముక్కలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.